ప్రజాజ్యోతి
వరంగల్
ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ
బుధవారం 4-2-2026 పేజీలు : 9



# అధైర్య పడొద్దు వచ్చేది.. బిఆర్ఎస్ ప్రభుత్వమే

## మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి

**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, ఫిబ్రవరి 3:** బి.ఆర్.ఎస్ పార్టీ నుండి కౌన్సిలర్ టికెట్ ఆశించినప్పటికీ పరిస్థితుల దృష్ట్యా టికెట్ రాని ఆశావాహులు అధైర్యపడవద్దని, భవిష్యత్తులో అందరికీ అండగా ఉంటానని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి భరోసా ఇచ్చారు. మంగళవారం రోజున భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి, ఎమ్మెల్సీ, శాసనమండలి డిప్యూటీ చైర్మన్, మున్సిపల్ ఎన్నికల ఇన్‌చార్జి బండ ప్రకాష్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి సంయుక్తంగా విలేకరుల సమావేశం నిర్వహించారు.

మిగతా 5లో...

# వర్ధన్నపేట మున్సిపల్‌లో కాంగ్రెస్‌దే విజయం

## అసత్యపు ప్రచారాలను ప్రజలు నమ్మే స్థితిలో లేరు : ఎమ్మెల్యే నాగరాజు



**వర్ధన్నపేట, ఫిబ్రవరి 3, ప్రజా జ్యోతి:** వర్ధన్నపేట పట్టణం లోని మున్సిపల్ ఎన్నికల కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 12మంది వార్డు సభ్యులను ప్రకటించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు-ఈ సందర్భంగా మీడియా సమావేశంలో ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ అబద్ధాల పునాదులపై రాజకీయాలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యేకు వర్ధన్నపేట ప్రజలే గుణపాఠం చెప్తారు. వర్ధన్నపేట మున్సిపాలిటీ 12 వార్డులలో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ప్రజల నుంచి వెల్లువెత్తుతున్న మద్దతు ను చూసి ప్రత్యర్థులు ఓర్వలేక అసత్యాలు, అవాస్తవాలు, దుష్ప్రచారాలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా విమర్శించారు.

మిగతా 4లో...



3 లో..

## విద్యా ప్రమాణాలు మరింత మెరుగ్గా ఉండాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

# అగ్రంపాడు జాతర ఆదాయం రూ.64.48 లక్షలు

**అగ్రంపాడు / వరంగల్, ఫిబ్రవరి 03 (ప్రజాజ్యోతి):** ఆత్మకూరు మండలం అగ్రంపాడు శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా సమర్పించిన హుండీల లెక్కింపు మంగళవారం నిర్వహించారు. జాతర మొత్తం రూ.64 లక్షల 48 వేల ఆదాయం వచ్చినట్లు ఈవో నాగేశ్వర్ రావు తెలిపారు.

వరంగల్ రామన్నపేటలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ప్రాంగణంలో, పరకాల ఆర్డీఓ నారాయణ ఆధ్వర్యంలో హుండీల లెక్కింపు నిర్వహించారు. మొత్తం 64 హుండీలను లెక్కించగా వివిధ మార్గాల ద్వారా ఈ ఆదాయం సమకూరినట్లు అధికారులు వెల్లడించారు. 2024 సంవత్సరంలో వచ్చిన ఆదాయం కంటే 3.56 లక్షల ఆదాయం పెరిగినట్లు ఈవో నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో జాతర చైర్మన్ రంగారెడ్డి తో పాటు ఎండోమెంట్ అధికారులు పాలకవర్గం పాల్గొన్నారు.





# సమర్థవంతంగా ఎన్నికల విధులు

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 02 (ప్రజాజ్యోతి) :** మున్సిపల్ ఎన్నికల నిర్వహణను సజావుగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా శిక్షణ నోడల్ అధికారి మధురి షా సమన్వయంతో ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు కోసం ఐడిఓసి జనగాంలో జిల్లా ఎన్నికల యంత్రాంగం ఆధ్వర్యంలో విస్తృత స్థాయి శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం కలెక్టరెట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ఏర్పాటు చేశారు. తెలంగాణ మున్సిపాలిటీలు చట్టం, 2019 మరియు రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా, పోలింగ్ విధానాలపై మాస్టర్ ట్రైనర్లు సంపూర్ణ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతు పోలింగ్ కేంద్రంలో ప్రిసైడింగ్ అధికారి పూర్తి బాధ్యతలు అధికారాలను తెలుసుకోవాలని, ప్రిసైడింగ్ ఆఫీసర్ హ్యాండ్ బుక్ ఒక మార్గదర్శక పుస్తకమని ఎన్నికల చట్ట నిబంధనలను తప్పనిసరిగా అనుసరించాలని సూచించారు. బ్యాలెట్ బాక్సులను తెరవడం, మూసివేయడం, సీలింగ్, భద్రపరచడం బ్యాలెట్ పేపర్ల జారీ, నిర్వహణ, లెక్కల తయారీ, ఓటరు గుర్తింపును రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన గుర్తింపు పత్రాల ఆధారంగా మాత్రమే నిర్ధారించాల్సిన విధానం ఇండెలిబుల్ ఇంక్ వినియోగం ద్వారా ద్వంద్వ ఓటింగ్ నివారణ ఓటు గోప్యత పరిరక్షణ క్యూల నియంత్రణ మార్క్డ్ ఓటరు జాబితా, ప్రిసైడింగ్ ఆఫీసర్ డైరీ, బ్యాలట్ పేపర్ అకౌంట్ వంటి చట్టబద్ధ రికార్డుల సరైన నిర్వహణ పోలింగ్ ప్రారంభం, పోలింగ్ కొనసాగింపు, పోలింగ్ ముగింపు అనంతర ప్రక్రియలపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. తక్కువ వయస్సు అనుమానం ఉన్న ఓటర్లు, కౌంటర్‌ఫాయిల్‌పై సంతకం చేయని సందర్భాలు, పోలింగ్ ముగింపు సమయానికి క్యూలో ఉన్న ఓటర్లకు అనుసరించాల్సిన విధానాలని పివో, ఏపీవో లు తెలుసుకోవాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని జనరల్ అబ్జర్వర్ నరసింహారెడ్డి పర్యవేక్షించి, పోలింగ్ సిబ్బందితో పరస్పర చర్య జరిపారు. ఎన్నికల నిర్వహణలో నిష్పక్షపాతత్వం, క్రమశిక్షణ చట్టపాలన తప్పనిసరి అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లు మెరుగు రామరాజు, కె. సురేందర్ రెడ్డి ఎన్నికల చట్టాలు, ప్రాయోగిక అంశాలపై లోతైన శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, జనగాం, మహేశ్వర్ రెడ్డి ఘన్పూర్ స్టేషన్, రాధా కృష్ణ, ప్రిసైడింగ్ అధికారులు అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు పాల్గొన్నారు.



# మౌలిక వసతుల పరిశీలన


**చిట్యాల( ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 3,** వెంకట్రావుపల్లి సి ప్రాథమిక పాఠశాలలో మంగళవారం సర్పంచ్ తౌటం లక్ష్మి ఆదేశాల మేరకు ఉప సర్పంచ్ బుర్ర వెంకటేష్ గౌడ్ వార్డ్ మెంబర్ జెట్టి కుమార్ లు తనిఖీలు చేసి పాఠశాలలోని మౌలిక సదుపాయాల గూర్చి తెలుసుకున్నారు.



# జిల్లా కలెక్టర్ పేరుతో నకిలీ వాట్సాప్ గ్రూప్, సోషల్ మీడియా అకౌంట్

## సైబర్ క్రైమ్ కు ఫిర్యాదు చేసిన కలెక్టర్

**జనగామ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 03 (ప్రజాజ్యోతి) :** జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రొఫైల్ తో వాట్సాప్ లో, ఏ ఇతర సోషల్ మీడియా ద్వారా వచ్చే మెసేజ్ లకు ప్రజలు, అధికారులు స్పందించవద్దని కలెక్టర్ కోరారు. సైబర్ క్రైమ్ లకు సంబందించిన ఇలాంటి చర్యల పైన పోలీసు లకు ఫిర్యాదు చేయడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. ఆకతాయిలు చేసే ఇలాంటి సైబర్ మోసాలకు గురికావద్దని కలెక్టర్ కోరారు.





# నర్సంపేట మున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా బిజెపి అభ్యర్థుల జాబితా విడుదల

**నర్సంపేట ఫిబ్రవరి 3 (ప్రజా జ్యోతి ):** నర్సంపేట మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో 30 వార్డులకు బిజెపి అభ్యర్థులను ప్రకటించిన జాబితాను,వార్డుల వారిగా 30 మంది **బిజెపి కౌన్సిలర్ అభ్యర్థుల వివరాలు.** 1వ వార్డు దొంతరబోయిన ప్రవంతి-2వ వార్డు గంగిడి లలిత-3వ వార్డు జుర్రు రాజు-4వ వార్డు-బానోతు వీరన్న-5వ వార్డు అంజపెల్లి రాధిక-6వ వార్డు సామల ప్రవీణ్ కుమార్-7వ వార్డు గినే రంజిత్ కుమార్ 8వ వార్డు ఒరుగంటి మౌనిక -9వ వార్డు మార్తా సంధ్య రాణి-10వ వార్డు తల్లూరివసంత కుమారి-11వ వార్డు వేలుదండి రేవతి-12వ వార్డు చందావత్ జ్యోతి-13వ వార్డు భూక్యా వీరు-14వ వార్డు తాళ్లపెల్లి మౌనిక-15వ వార్డు కుంభం కోమల్ రెడ్డి-16వ వార్డు బానోత్ రాజేందర్-17వ వార్డు పొదిలా రాంచందర్-18వ వార్డు దుగ్యల భారతి -19వ వార్డు కోమాండ్ల సప్త గిరి 20వ వార్డు బాల్నే శైలజ-21వ వార్డు గూడూరు సందీప్ 22వ వార్డు మైసి శోభన్ బాబు 23వ వార్డు తప్పెట్ల పుష్ప24వ వార్డు సూత్రపు సరిత-25వ వార్డు శ్యామల రేణుక-26వ వార్డు మల్యాల శ్రీదేవి-27వ వార్డు తాకూర్ నిత్య భాయ్-28వ వార్డు జూలూరి రోజా రాణి-29వ వార్డు పంజల శ్రీ రామ్ మూర్తి-30వ వార్డు కునమాళ్ళ పృథ్వి రాజ్ కౌన్సిలర్ అభ్యర్థులుగా పోటీలో తలపడనున్నారు వీరిని అత్యధిక మెజార్టీతో గెలిపించి నర్సంపేట మున్సిపాలిటీ పై బిజెపి జెండా ఎగరవేయాలని వారు కోరారు.



# మున్సిపల్ పోరుకు గులాబీ సైన్యం సిద్ధం

## 30 వార్డుల అభ్యర్థులను ప్రకటించిన పెద్ది సుదర్శన్ రెడ్డి



**నర్సంపేట, ఫిబ్రవరి 3 (ప్రజా జ్యోతి):** నర్సంపేట మున్సిపల్ ఎన్నికల నగారా మోగడంతో బీఆర్ఎస్ పార్టీ తన గెలుపు గుర్రాలను ప్రకటించింది. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సామాజిక సమీకరణాలను పరిగణనలోకి తీసుకొని 30 వార్డులకు అభ్యర్థుల జాబితాను విడుదల చేశారు. అందరూ సమన్వయంతో పనిచేసి కారు గుర్తును విజయతీరాలకు చేర్చాలని ఆయన శ్రేణులకు పిలుపునిచ్చారు. **అభ్యర్థులు వీరే:** వార్డు 1: కడారి కవిత – కుమారస్వామి, వార్డు 2: గోలి అనిత – శ్రీనివాస్ రెడ్డి, వార్డు 3: మండల కుమారస్వామి, వార్డు 4: బీరం నాగిరెడ్డి, వార్డు 5: బొడుగు సంధ్యారాణి – శ్రీనివాస్, వార్డు 6: వేణుముద్దల శ్రీధర్ రెడ్డి, వార్డు 7: మోతే తిరుపతిరెడ్డి, వార్డు 8: పెండెం కళ్యాణి – వెంకటేశ్వర్లు, వార్డు 9: రాయుడి కీర్తి దుష్యంత్ రెడ్డి, వార్డు 10: నాగిశెట్టి పద్మ ప్రసాద్, వార్డు 11: పెండ్యాల జ్యోతి – ప్రభాకర్, వార్డు 12: ఇస్లావత్ రజిత రాజన్న నాయక్, వార్డు 13: అంగోత్ సుధాకర్ లాల్, వార్డు 14: బుస శిరీష – రాజు, వార్డు 15: మీరాల ఐలయ్య యాదవ్, వార్డు 16: బానోతు నవీన్ నాయక్, వార్డు 17: నల్ల మనోహర్ రెడ్డి, వార్డు 18: దొమ్మటి రమ్య – సంతోష్ గౌడ్, వార్డు 19: గాలి శ్రీనివాస్ యాదవ్, వార్డు 20: వాసం కరుణ – సాంబయ్య, వార్డు 21: శివరాత్రి స్వామి, వార్డు 22: మాదాసి ప్రవీణ్, వార్డు 23: మంద రిషిత – ప్రసాద్, వార్డు 24: పెండెం శివానంద్, వార్డు 25: నాడెం సునీత – శాంతి కుమార్, వార్డు 26: మండల శ్రీదేవి – శ్రీనివాస్, వార్డు 27: గిరగాని హైమావతి – సాంబయ్య గౌడ్, వార్డు 28: చింతల రేఖా టార్జాన్, వార్డు 29: నాగెల్లి పద్మ వెంకటనారాయణ గౌడ్, వార్డు 30: బండి ప్రవీణ్ కుమార్. వీరిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కార్యకర్తలను కోరారు.

# నామినేషన్ ఉపసంహరణ ప్రక్రియ పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్



**జనగామ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 02 (ప్రజాజ్యోతి) :** జనగాం మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ పనులను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జనగాం మున్సిపల్ కార్యాలయంలో నామినేషన్ ఉపసంహరణ ప్రక్రియను సమగ్రంగా సమీక్షించారు. పరిశీలన సందర్భంగా అభ్యర్థులు, ఎన్నికల సిబ్బంది, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, కౌంటర్ల నిర్వహణ, రికార్డు నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు మరియు సమయపాలనపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం జనగాం పట్టణంలోని ఏకశిలా బి.ఎడ్. కళాశాలలో ఏర్పాటు చేసిన మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ సెంటర్ ఏర్పాట్లను పరిశీలించారు. అక్కడ కౌంటింగ్ హాల్స్, టేబుల్ అమరికలు, భద్రతా చర్యలు, సీసీటీవీ పర్యవేక్షణ, ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు, త్రాగునీరు, శౌచాలయ సదుపాయాలు, విద్యుత్ సరఫరా, ఫైర్ సేఫ్టీ ఏర్పాట్లపై ఆయన విపులంగా సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నామినేషన్ల ఉపసంహరణ నుండి కౌంటింగ్ వరకు ప్రతి దశ ఎన్నికల ప్రక్రియలో అత్యంత కీలకమని, ప్రతి కేంద్రంలో చట్టబద్ధత, పారదర్శకత భద్రతకు అత్యున్నత ప్రాధాన్యం ఇవ్వాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ పరిశీలన కార్యక్రమంలో ఆర్డీవో జనగాం, మున్సిపల్ కమిషనర్, జనగాం, తహసీల్దార్, జనగాం, ఈడియం, మాస్టర్ ట్రైనర్, సంబంధిత లైన్ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.

# విద్యా ప్రమాణాలు మరింత మెరుగ్గా ఉండాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**ధర్మసాగర్ మండలం మల్లక్ పల్లి, నారాయణగిరి లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



**ధర్మసాగర్, ఫిబ్రవరి 03 (ప్రజాజ్యోతి)**: పదో తరగతి విద్యార్థులు విద్యా ప్రగతిలో మరింత మెరుగ్గా ఉండేవిధంగా ఉన్నత విద్యా ప్రమాణాలతో విద్యా బోధన సాగాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం మల్లక్ పల్లి, నారాయణగిరి లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా మల్లక్ పల్లి లోని ఉన్నత పాఠశాలలోని పదో తరగతిని కలెక్టర్ సందర్శించారు. డిజిటల్ విధానంలో కొనసాగుతున్న తరగతిలో పాఠ్యాంశాల బోధన గురించి కలెక్టర్ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులతో మాట్లాడారు. పాఠశాల పరిసరాలు, పరిశుభ్రతను కలెక్టర్ పరిశీలించారు. పాఠశాలకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. విద్యార్థులకు నిర్వహించిన స్లిప్ టెస్ట్ ల గురించి ఆరా తీశారు. పాఠశాలకు సంబంధించిన వివిధ అంశాలపై ప్రధానోపాధ్యాయురాలు నాగేశ్వరిని కలెక్టర్ అడిగారు. రికార్డుల నిర్వహణ సరిగా లేకపోవడం, పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడం, విద్యా ప్రమాణాలు తక్కువగా ఉండడం పై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేసి సదరు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలకు షోకాజ్ నోటీస్ ఇవ్వాలని అక్కడే ఉన్న డీఈవో ఎల్ వి గిరిరాజ్ గౌడ్ ను కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా ప్రాథమిక పాఠశాలకు చెందిన నాలుగు, ఐదు తరగతులను నిర్వహిస్తున్న తరగతి గదిని కలెక్టర్ సందర్శించారు. విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. వంటగదిని కలెక్టర్ పరిశీలించారు. ఈ రోజు మెనూ ఏంటి, ఏం వండారు, ఎంతమంది విద్యార్థులకు వంట చేశారు అని మధ్యాహ్న భోజనం వండిన నిర్వాహకులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తున్నారా అని కలెక్టర్ ఆరా తీశారు. అదేవిధంగా ఇదే మండలంలోని నారాయణగిరి లో ఉన్న జడ్పీ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. పదో తరగతి బాలికలు, బాలుర సెక్షన్లను జిల్లా కలెక్టర్ సందర్శించారు. బాలికల తరగతిలో నేచురల్ రిసోర్సెస్( సహజ వనరులు) అనే పాఠ్యాంశ బోధన సాగుతుండగా విద్యార్థినులను పాఠ్యాంశానికి సంబంధించిన అంశాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల చేత పాఠ్యాంశాన్ని చదివించారు. విద్యార్థినులకు అప్పటికప్పుడే నేచురల్ రిసోర్సెస్ ఏంటి అనే ప్రశ్నకు జవాబులు రాయాలని చెప్పగా విద్యార్థినిలు సమాధానాలు రాశారు. విద్యార్థినులు రాసిన సమాధానాలను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం పదో తరగతి బాలుర సెక్షన్ ను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. అదేవిధంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓ డాక్టర్ బి. రాంధన్, ఉపాధ్యాయులతో పాఠ్యాంశాలు, విద్యార్థుల ప్రగతి సంబంధించిన అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఉపాధ్యాయుల డైరీని పరిశీలించారు. పదో తరగతి విద్యార్థులకు ఏ విధంగా రివిజన్ చేయిస్తున్నారని ఉపాధ్యాయులను కలెక్టరు అడిగి తెలుసుకున్నారు. పాఠశాల పరిసరాలు బాగుండటంతో పాటు , పదో తరగతి బాలికలు విద్యా ప్రగతి పై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులను చదువులో మరింత మెరుగుపరచాలన్నారు. పదో తరగతి విద్యార్థులకు పాఠ్యాంశాల పునశ్చరణ (రివిజన్) చేయించాలన్నారు. చదువుల్లో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డీఈవో గిరిరాజ్ గౌడ్, ఎంఈవో డాక్టర్ బి.రాంధన్ , తహసిల్దార్ గుత్తికొండ సదానందం, ఎంపీడీవో కమటం అనిల్ కుమార్, మల్లకపల్లి, నారాయణగిరి గ్రామాల సర్పంచులు గిన్నారపు లత, పుట్ట రేణుక, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దాపూర్ హైస్కూల్ లో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**ఆత్మకూరు, ఫిబ్రవరి 03 (ప్రజాజ్యోతి)**: పెద్దాపూర్ హైస్కూల్ లో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఆత్మకూరు మండలంలోని పెద్దాపురం జిల్లా పరిషత్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయుల పాత్రల్లోకి మారి పాఠశాల నిర్వహణ బాధ్యతలను స్వయంగా నిర్వర్తించారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ గా విధులు నిర్వహించిన టి రాజు మాట్లాడుతూ.. ఈ రోజు పాఠశాల నిర్వహణ బాధ్యతలను విద్యార్థులకు అప్పగించడం ద్వారా తమలోని అంతర్గత నైపుణ్యాలను వెలికి తీయడానికి అవకాశం కల్పించిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈఓ పాత్రలో బి కీర్తన వ్యవహరించగా, లక్ష్మిప్రియ, నాగరాజు, వర్షిత, శృతి, సాయి కిరణ్ జయరాజ్, సాత్విక్ తేజ్, హర్షిత, అక్షిత, మేర్చికలు ఉపాధ్యాయులుగా మారి చక్కగా బోధించారు. కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలుగా బి బిక్షపతి, చే. సుధాకర్ వ్యవహరించారు.

ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందానికి విద్యార్థులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## గ్రామీణ విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తి పెంపొందించడమే లక్ష్యం

**- సీఎం కప్ ముగింపు వేడుకలు**



**ఆత్మకూరు, ఫిబ్రవరి 03 (ప్రజాజ్యోతి)**: గ్రామీణ విద్యార్థులను ప్రగతి బాటలో నడిపిస్తూ, క్రీడల ద్వారా స్వీయ క్రమశిక్షణ, నైతిక స్ఫూర్తి, జీవన సమతుల్యతతో పాటు నైపుణ్యాలను పెంపొందించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడోత్సవాల ముగింపు వేడుకలు మంగళవారం జడ్పీహెచ్ఎస్ ఆత్మకూరు క్రీడా స్థలంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ క్రీడోత్సవాల్లో పలు క్రీడల్లో పాల్గొని ప్రతిభ చాటిన విజేతలకు సీఎం కప్ బహుమతులు అందజేశారు. క్రీడలు విద్యార్థుల్లో శారీరక దృఢత్వంతో పాటు మానసిక బలాన్ని పెంపొందిస్తాయని, భవిష్యత్తులో క్రీడాకారులుగా ఎదగడానికి ఇవి పునాది వేస్తాయని అతిథులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరి, ఎమ్మార్వో జగన్మోహన్ రెడ్డి, ఎస్సై చారి, కన్వీనర్ మండల విద్యాశాఖ అధికారి విజయ్ కుమార్, ప్రధానోపాధ్యాయురాలు నిర్మల కుమారి, ఎస్జీఎఫ్ఐ సెక్రటరీ రజిత, శంకర్, సురేష్, శ్రీలక్ష్మి, సుమలతలతో పాటు విద్యార్థులు, పుర ప్రముఖులు, గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వరంగల్ శ్రీ భద్రకాళీ దేవస్థానాన్ని అన్నా లెజ్నెవా సందర్శన

**హనుమకొండ ఫిబ్రవరి 03(ప్రజా జ్యోతి) :** వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానాన్ని ఈ రోజు ఉదయం ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సతీమణి అన్నా లెజ్నెవా సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన ఆమెకు దేవస్థానం ధర్మకర్త తొనుపునూరి వీరన్న ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ముందుగా ఆదిశంకరాచార్యులు, వల్లభ గణపతిని దర్శించుకుని ఆలయంలోకి ప్రవేశించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజానంతరం ఆలయ స్నపన మండపంలో ముఖ్య అర్చకులు చెప్పెల వెంకటనాగరాజ శర్మ, వేదపండితులు ప్రదీప్ కుమార్ శర్మలు మహదాశీర్వచనం నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి శేషవస్త్రాలను బహూకరించి, ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి సహాయ కమిషనర్ రామల సునీత పాల్గొన్నారు.



# వర్ధన్నపేట మున్సిపల్ లో కాంగ్రెస్ దె విజయం

**అసత్యపు ప్రచారాలను ప్రజలు నమ్మే స్థితిలో లేరు- ఎమ్మెల్యే నాగరాజు**



**వర్ధన్నపేట, ఫిబ్రవరి 3, ప్రజా జ్యోతిః**
వర్ధన్నపేట పట్టణం లోని మున్సిపల్ ఎన్నికల కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 12మంది వార్డు సభ్యులను ప్రకటించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుఈ సందర్భంగా మీడియా సమావేశంలో ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ అబద్ధాల పునాదులపై రాజకీయాలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యేకు వర్ధన్నపేట ప్రజలే గుణపాఠం చెప్తారు.వర్ధన్నపేట మున్సిపాలిటీ 12 వార్డులలో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ప్రజల నుంచి వెల్లువెత్తుతున్న మద్దతును చూసి ప్రత్యర్థులు ఓర్వలేక అసత్యాలు, అవాస్తవాలు, దుష్ప్రచారాలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారంలో ముందుకు దూసుకెళ్తుండగా, ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారు. సంక్షేమం అందిన ఇంటికే ఓటు అడుగుతున్నాం అన్న మా మాటకు ప్రజలు బలమైన మద్దతు ఇస్తున్నారని తెలిపారు.పదేళ్లు అధికారంలో ఉండి ఒక్క రూపాయి అభివృద్ధి చేయని నాయకులు, ఇప్పుడు రెండేళ్లలో తట్టెడు మట్టి కూడా పోయలేదు అని మాట్లాడటం ప్రజల్ని అవమానించినట్టేనని అన్నారు. కళ్లులేని కబోధిలా మాట్లాడడం మానుకుని ఒక్కసారి వర్ధన్నపేటలో అడుగు పెట్టి అభివృద్ధి చూడాలని ఘాటుగా వ్యాఖ్యానించారు.అంబేద్కర్ చౌరస్తా అభివృద్ధి, రోడ్ల వెడల్పు, డ్రైనేజీలు, రహదారులు చేస్తేనే అభివృద్ధి కాదు మీ పదేళ్ల పాలనలో ఒక్క నిరుపేదకు కూడా డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వని మీరు, ఇప్పుడు ప్రశ్నలు అడగడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలోనే మున్సిపాలిటీ పరిధిలోని నిరుపేదలకు 143 ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్, 100 పడకల ఆసుపత్రి, మినీ స్టేడియం, మున్సిఫ్ కోర్టు, సబ్ జైలు, బంజారా భవన్ వంటి అభివృద్ధి పనులు మంజూరు చేయించామని స్పష్టం చేశారు. ప్రజల అభిప్రాయం మేరకే వర్ధన్నపేట పట్టణంలోనే 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన జరిగిందని తెలిపారు.ఒకప్పుడు ఆర్డర్ కూడా లేకుండా వందలాది శిలాఫలకాలు పెట్టిన వారు, ఈరోజు ప్రభుత్వం విధానాలపై మాట్లాడడం హాస్యాస్పదమని అన్నారు. దేవాదాయ భూముల విషయంలో అనుమతులు ఎలా తీసుకోవాలో మాకు తెలుసని, మీడియా సాక్షిగా 100 పడకల ఆసుపత్రి కట్టించి చూపిస్తాం అని స్పష్టంగా ప్రకటించారు.తండాలను మున్సిపాలిటీలో కలిపి గిరిజనులను ఇబ్బంది పెట్టిన చరిత్ర మీది అని, కాంగ్రెస్ పార్టీ మాత్రం తండాలను గ్రామపంచాయతీలుగా మార్చేందుకు అసెంబ్లీలో పోరాడిందని గుర్తు చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు కూడా దీనిపై హామీ ఇచ్చారని తెలిపారు.కోనారెడ్డిపేట చెరువు ఆక్రమణలపై మాట్లాడే నైతిక హక్కు పదేళ్లు పాలించిన వారికి లేదని అన్నారు. ఇటీవల వర్షాకాలంలో తమ స్వంత నిధులతో ఫీడర్ ఛానల్ మరమ్మత్తులు చేయించి రైతులకు నీళ్లు అందించామని గుర్తు చేశారు.భూ దందాలు, భూ ఆక్రమణలు తప్ప అభివృద్ధి తెలియని నాయకులు, ఈరోజు అభివృద్ధి గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని తీవ్రంగా వ్యాఖ్యానించారు.కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న 6 గ్యారంటీలతో బడుగు, బలహీన వర్గాలకు నిజమైన న్యాయం జరుగుతోందని చెప్పారు. మీరు చేసిన అభివృద్ధి చెప్పి ఓట్లు అడగండి -- మేము చేసిన అభివృద్ధి, సంక్షేమం చెప్పి ఓట్లు అడుగుతామని సవాల్ విసిరారు.వర్ధన్నపేట చెరువు కింద ఉన్న రైతులు, పట్టణ ప్రజలు ఈ తప్పుడు ప్రచారాలను నమ్మొద్దని విజ్ఞప్తి చేశారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 12 మంది అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి, వర్ధన్నపేట అభివృద్ధికి బహుమతిగా ఇవ్వాలని పట్టణ ప్రజలను కోరారు.ఈ సమావేశంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్, మాజీ టెస్కాబ్ ఛైర్మన్ మార్నేని రవీందర్ రావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వరద రాజేశ్వర రావు, అధికార ప్రతినిధి నిమ్మాని శేఖర్ రావు, జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, మైనారిటీ నాయకులు మహమ్మద్ చోటే, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతు రక్షణ సమితి నూతన క్యాలెండర్ తహసీల్దార్ ప్రసాద్ రావు చేతుల మీదుగా ఆవిష్కరణ

**టి ఆర్ ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్**



**ఎల్కతుర్తి ఫిబ్రవరి 3 (ప్రజా జ్యోతి):**
తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా క్యాలెండర్ను తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి కరీంనగర్ జిల్లా హనుమకొండ జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో స్థానిక తహసీల్దార్ ప్రసాద్ రావు చేతుల మీదుగా రైతు రక్షణ సమితి నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది. రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు భాస్కర్ మాట్లాడుతూ, రైతుల సమస్యల పరిష్కారానికి తెలంగాణ రైతు రక్షణ సమితి నిరంతరం కృషి చేస్తుందని రైతుల హక్కుల పరిరక్షణే లక్ష్యంగా ముందుకు సాగుతుందని తెలిపారు. రైతులకు ఉపయోగపడే విధంగా కార్యక్రమాలు చేపడుతూ ప్రభుత్వానికి రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలియజేస్తామని వారు పేర్కొన్నారు. అదేవిధంగా తాసిల్దార్ మర్యాదపూర్వకంగా రైతు నాయకులతో ముచ్చటించి విధివిధానాలు చర్చించుకుని రైతు నాయకులను ఏదైనా కార్యక్రమం చేపట్టే ముందు మాకు కూడా తెలియజేయాలని వివరించారు. ప్రజల పట్ల ముందుండి కార్యక్రమాలు చేపడుతున్నారు అని రైతు రక్షణ సమితి నాయకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు రక్షణ సమితి జిల్లా ఉపాధ్యక్షుడు హింగే రవీందర్, వేముల శ్రీనివాస్, దూలం ప్రభాకర్, వేముల రమేష్, తక్కెళ్ళపల్లి పుల్లారావు, మేకల మొగిలి, ఆడెపు కపివర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# వర్ధన్నపేట మున్సిపాలిటీలో బిఆర్ఎస్, బిజెపి అభ్యర్థులు ఖరారు




**వర్ధన్నపేట ఫిబ్రవరి 3 ప్రజా జ్యోతి :**
వరంగల్ జిల్లా, వర్ధన్నపేట మున్సిపాలిటీ రెండవ సాధారణ ఎన్నికల్లో భాగంగా మంగళవారం బిఆర్ఎస్ మరియు బిజెపి పార్టీలు తమ అభ్యర్థులను ఖరారు చేశాయి.
**బిఆర్ఎస్ అభ్యర్థులు** :1. తుమ్మల యాకయ్య
2. బానోత్ జ్యోతి-3. గుజ్జ వీరన్న
4. నునావత్ జమ్మూ-5. సభావత్ మంగని
6. భూక్య రమణ రామన్న -7. తిరుపతి సురేష్
8. బానోత్ శ్రీనివాస్-9. సింగర బోయిన రమ
10. తుమ్మల అరుణ-11.సిలువేరు కుమారస్వామి
12. స్వప్నిక.డి-**బిజెపి అభ్యర్థులుః**
1వ వార్డు శ్రీరాముల రాజు-2వ వార్డు గుగులోత్ సునీత
3వ వార్డు కొండేటి సత్యం-4వ వార్డు శాపావత్ రజిత
5వ వార్డు బానోత్ విజయ-6వ వార్డు మాలోత్ దేవేందర్
7వ వార్డు తిరుపతి శ్యామ్-8వ వార్డు తిరుపతి సారయ్య
9వ వార్డు యు. కృష్ణవేణి-10వ వార్డు తుమ్మల కల్యాణి
11వ వార్డు పెద్దురి రాజ్‌కుమార్-12వ వార్డు కొండేటి మౌనిక

# నాగూర్ల వెంకన్నకు సన్మానం



**పరకాల, ఫిబ్రవరి 03 (ప్రజాజ్యోతి):**
తెలంగాణ రాష్ట్ర ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా నాగూర్ల వెంకన్న ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా తెలంగాణ రైతు రక్షణ సమితి ఆధ్వర్యంలో హనుమకొండలోని ఆయన నివాసంలో ఘనంగా సన్మానం నిర్వహించారు. వెంకన్న నాయకత్వంలో వ్యవసాయ ఇన్‌పుట్స్ రంగం అభివృద్ధి చెందుతుందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తానని నాగూర్ల వెంకన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు రక్షణ సమితి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# నివాళర్పించిన చల్లా ధర్మారెడ్డి

**పరకాల, ఫిబ్రవరి 03, (ప్రజాజ్యోతి):**
పరకాల సీనియర్ జర్నలిస్ట్ గోగుల నాగరాజు తండ్రి గోగుల జగదీశ్వర్ ఇటీవలే మృతిచెందగా వారి స్వగ్రామమైన మొగుళ్ళపల్లిలో ఉన్న వారి నివాసానికి వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించిన పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి.ఈ సందర్భంగా జగదీశ్వర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# అధైర్య పడొద్దు వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే

**మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి**



**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, ఫిబ్రవరి 3:** బి.ఆర్.ఎస్ పార్టీ నుండి కౌన్సిలర్ టికెట్ ఆశించినప్పటికీ పరిస్థితుల దృష్ట్యా టికెట్ రాని ఆశావాహులు అధైర్యపడవద్దని, భవిష్యత్తులో అందరికీ అండగా ఉంటానని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి భరోసా ఇచ్చారు. మంగళవారం రోజున భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి, ఎమ్మెల్సీ, శాసనమండలి డిప్యూటీ చైర్మన్, మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జి బండ ప్రకాష్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి సంయుక్తంగా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డులకు బీఆర్ఎస్ అభ్యర్థులను ప్రకటించి, బీ--ఫారాలు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ,ఆశించిన ప్రతి ఒక్కరికి టికెట్ రావడం సాధ్యం కాదని, సెలెక్ట్ అండ్ ఎలెక్ట్ విధానంలో అభ్యర్థులను ఎంపిక చేశామని తెలిపారు. టికెట్ రాని వారికి భవిష్యత్తులో పార్టీ నిర్మాణంలో, నామినేటెడ్ పదవుల్లో సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. పార్టీ నిర్మాణ సంస్థాగత ఎన్నికల్లో ప్రతి ఒక్కరికి అవకాశం కల్పిస్తామన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులగెలుపుకోసంసైనికుల్లాపనిచేయాలపిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ ఒక తల్లి బిడ్డలాంటిదని, అంతర్గత విభేదాలు పక్కనపెట్టి ఐక్యతతో ముందుకు సాగాలన్నారు. బలహీన వర్గాలకు న్యాయం చేసింది బీఆర్ఎస్ పార్టీయేనని, బీసీలకు 52 శాతం టికెట్లు ఇచ్చామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ బీసీల వ్యతిరేక విధానాలు అవలంబిస్తోందని విమర్శించారు. ఆత్మగౌరవ భవనాలకు టిఆర్ఎస్ ప్రభుత్వం రూ. 100 కోట్లు కేటాయించిందని గుర్తు చేశారు. భూపాలపల్లిలో చైర్మన్, వైస్ చైర్మన్ పదవులను కైవసం చేసుకుని గులాబీ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ మాట్లాడుతూ,గత బీఆర్ఎస్ ప్రభుత్వం కుల సంఘాల ఆత్మగౌరవ భవనాలకు భూములు కేటాయించి రూ. 100 కోట్లు నిధులు మంజూరు చేసిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఆ నిధులను దారి మళ్లించిందని ఆరోపించారు. పార్టీ శ్రేణులతో చర్చించి, సర్వేల ఆధారంగానే అభ్యర్థులను ప్రకటించామని తెలిపారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని, రైతుబంధు విషయంలో రైతులను మోసం చేసిందని విమర్శించారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. అదే విధంగా గండ్ర జ్యోతి గారు మాట్లాడుతూ,భూపాలపల్లి మున్సిపాలిటీలో ఇప్పటికే రెండు సార్లు గెలిచామని, మూడోసారి కూడా హ్యాట్రిక్ సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు బీఆర్ఎస్ వైపే ఉన్నారని, కాంగ్రెస్ పాలనపై తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. భూపాలపల్లి సమగ్ర అభివృద్ధికి పాటుపడిన బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్ధన్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ మేకల సంపత్ కుమార్ యాదవ్, మాజీ వైస్ చైర్మన్ గండ్ర హరీష్ రెడ్డి, మాజీ ఫ్లోర్ లీడర్ నూనె రాజు, బీఆర్ఎస్ అభ్యర్థులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఫలితాలే మున్సిపల్ ఎన్నికల్లోనూ రిపీట్ కావాలి

**- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**





**భూపాలపల్లి టౌన్ ప్రజా జ్యోతి, ఫిబ్రవరి3:** పంచాయతీ ఎన్నికల ఫలితాలే,మున్సిపల్ ఎన్నికల్లోనూ రిపీట్ అవుతాయని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం రోజున భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 16, 17 ౘ 29 రాంనగర్, సుభాష్ కాలనీ న్యూ సుభాష్ కాలనీ లల్లో సీపీఐ మరియు సీపీఐ(యం) పార్టీలు బలపరిచిన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు దాట్ల విజయ శ్రీనివాస్, బీర్తి కమల మదనయ్య,పుల్ల మహేష్ గెలుపు కొరకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, సీపీఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజుకుమార్, సీపీఐ(యం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు, పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, ముఖ్య నాయకులు మరియు ఆయా వార్డుల ఎన్నికల ఇంచార్జీలతో కలిసి ఎన్నికల ప్రచారంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా వార్డులల్లో నిర్వహించిన పబ్లిక్ కార్నర్ మీటింగ్ లలో ఎమ్మెల్యే మాట్లాడుతూ...రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోందన్నారు. పంచాయతీ ఎన్నికల ఫలితాలు ప్రజల విశ్వాసానికి నిదర్శనమని అన్నారు. అభివృద్ధి, సంక్షేమం నిరంతరం కొనసాగాలంటే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు. ప్రజల మద్దతుతో మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వైద్య వృత్తిలో ఆనందంగా ఉంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శ్రీదేవి



**ఎల్కతుర్తి ఫిబ్రవరి 03 (ప్రజా జ్యోతి):** ఎల్కతుర్తి మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళా వైద్య దినోత్సవం పురస్కరించుకొని డాక్టర్ శ్రీదేవి తన అనుభవాలను పంచుకున్నారు. చిన్నతనం నుంచే వైద్యురాలవ్వాలన్న తన ఆశయానికి తల్లిదండ్రులు వెన్ను దన్నుగా నిలిచారని గుర్తు చేసుకున్నారు. 18 ఏళ్లుగా వైద్యవృత్తిలో కొనసాగుతుండడం ఎంతో సంతృప్తిని ఇస్తోందని తెలిపారు. ప్రతి ఆడపిల్ల వైద్య విద్యను అభ్యసించడం వల్ల సమాజానికి ముఖ్యంగా మహిళలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు.

# బి ఆర్ ఎస్,కాంగ్రెస్ నుంచి బీజేపీ లో చేరికలు



**వర్ధన్నపేట, ఫిబ్రవరి 3, ప్రజా జ్యోతి :** మున్సిపల్ ఎన్నికలవేళ వర్ధన్నపేట భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నాలుగు ఐదు వార్డుల కాంగ్రెస్ మరియు బిఆర్ఎస్ పార్టీలలో నుండి సుమారు యాభై మంది యువకులు బీజేపీ లో చేరడం జరిగింది. వారిని వర్ధన్నపేట మాజీ శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ మోర్చా మాజీ అధ్యక్షులు శ్రీ కొండేటి శ్రీధర్ కండువా కప్పి స్వాగతం తెలుపుతూ పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమం లో ఇంచార్జ్ గుజ్జుల సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి బన్న ప్రభాకర్, జిల్లా కార్యదర్శి రాయపురం కుమారస్వామి,కార్పొరేటర్ గందే నవీన్, కొత్తపల్లి రాజేశ్వర్ 4వ వార్డు ఇంచార్జి జడ సతీష్, కుందూరు మహేందర్ రెడ్డి,మహిళా నాయకురాలు మంజుల రెడ్డి పర్వతగిరి మాజీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ జాటోత్ వినోద్ శ్రీను రమేష్ యాకుబ్ వినోద్ దినేష్ అనిల్ సిద్ధూ నితిన్ సతీష్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## 18 వ వార్డు లో గండ్ర జ్యోతి ఇంటింటికి ప్రచారం



**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, ఫిబ్రవరి 3.** భూపాలపల్లి మున్సిపాలిటీలో జరగనున్న రెండవ సాధారణ ఎన్నికల్లో భాగంగా ,18 వ వార్డులో బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీలో నిలిచిన గ్యాధంగి తిరుపతి గెలుపు కోసం మంగళవారం రోజున బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి ఇంటింటికి ప్రచార కార్యక్రమంలో పాల్గొని ,మీ యొక్క అమూల్యమైన ఓటును కారు గుర్తుకు వేసి గ్యాదంగి తిరుపతిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 18 వ వార్డు అధ్యక్షులు గట్టయ్య ,కార్యదర్శి రాజేందర్, నాయకులు మొగలి రాజు, రాయమల్లు, అరుణ్ రజిత తో పాటుగా అధిక సంఖ్యలో కాలనీవాసులు ,ఓటర్ మహాశయులు పాల్గొన్నారు.

# అత్యధిక స్థానాలు గెలిచి నర్సంపేట మున్సిపాలిటీ పై కాంగ్రెస్ జెండా ఎగరవేయాలి

**ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**



**నర్సంపేటఫిబ్రవరి3 (ప్రజా జ్యోతి):** నర్సంపేట పార్టీ అభ్యర్థులు,ఎన్నికల వార్డు ఇంచార్జీలు,ముఖ్య నాయకులతో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమావేశం ఏర్పాటు చేశారు. నర్సంపేట రానున్న మునిసిపల్ ఎన్నికల్లో అత్యధిక సీట్లు గెలుచుకుని సత్తా చాటాలని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నామినేషన్ల ఉపసంహరణ అనంతరం పార్టీ అభ్యర్థులు,ఇంచార్జీలు,ముఖ్య నాయకులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు అవిశ్రాంతంగా కృషి చేసి అత్యధిక సంఖ్యలో సీట్లు సాధించి, మునిసిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని అన్నారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. ప్రతీ 50 ఓట్లకు ఒక ఇంచార్జీ ఉండాలని అభ్యర్థులకు సూచించారు. వార్డు ఓటర్ జాబితాలోని ప్రతీ ఒక్కరిని సంప్రదించాలని అన్నారు. టిక్కెట్లు ఆశించి టికెట్ రాని వారికి భవిష్యత్ లో మంచి అవకాశాలు కల్పిస్తామని వారికి హామీ ఇచ్చారు.

# టెట్ రద్దు కొరకై చలో ఢిల్లీ ధర్నాను విజయవంతం చేయాలి

**జిల్లా అధ్యక్షులు రేగూరి సుబాకర్ రెడ్డి**




**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, ఫిబ్రవరి 3.**
ప్రభుత్వ సర్వీస్ లో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష నుండి మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ అఖిలభారత ఉపాధ్యాయ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 5వ తేదీన ఢిల్లీలో ని జంతర్ మంతర్ వద్ద నిర్వహించ తలపెట్టిన ధర్నా పోస్టర్ ఆవిష్కరణ ౹ాఞఖూ ఆధ్వర్యంలో స్థానిక భూపాలపల్లి పాఠశాలలో చేయడం జరిగింది.ఢిల్లీలోని పార్లమెంట్ మార్చ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిఆర్ టి యు టి ఎస్ జిల్లా అధ్యక్షులు రేగూరి సుబాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇస్తూ ఈ పార్లమెంటు బడ్జెట్ సమావేశంలో విద్యాహక్కు చట్టం సెక్షన్ 23 ( 2) ను సవరణ చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.చట్టం అమలు తేదీకి ముందు నియామకమైన ఉపాధ్యాయులు రెండేళ్లలో ఎగ్జామ్ పాస్ కావాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వంను రివ్యూ పిటిషన్ వేయాలని కోరారు..చట్టం లోని నిబంధనలను గుర్చి ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు సరైనా రీతిలో అవగాహన కల్పించక పోవడం వల్లే ఇలాంటి తీర్పు వచ్చిందని తెలిపారు. తీర్పు వచ్చి నాలుగు నెలలు గడుస్తున్నదని దేశవ్యాప్తంగా ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడంలేదని జిల్లా ప్రధాన కార్యదర్శి కుసునపు కిరణ్ కుమార్ విమర్శించారు.. ఇప్పటికైనా అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఆయా పార్లమెంటు సభ్యులు ,కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి ఫిబ్రవరి 5 లోపల సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ అర్హత తప్పనిసరి నిబంధనను వెనక్కి తీసుకోవాలని,లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు.. ఈ పార్లమెంటు సమావేశాలలోని టెట్ తప్పనిసరి నిబంధనను ఉపసంహరించేలా విద్య హక్కు చట్టంలో సవరణలు చేసేలా రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా మండల బాధ్యులు ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని నిరసనను తెలియజేశారు.

# తప్పుడు వార్తలతో మా చెల్లి జీవితాన్ని నాశనం చేయొద్దు

**-మేడారం జాతరలో రేప్ జరిగిందన్న ప్రచారం పూర్తిగా అబద్ధం**

**-తప్పుడు ప్రచారంపై కేసులు పెట్టి చట్టపరమైన చర్యలు తీసుకుంటాం హెచ్చరించిన బాలిక అన్నయ్య**



**ఏటూర్ నాగారం ఫిబ్రవరి 03 ప్రజా జ్యోతి :**
మేడారం జాతరలో ఓ బాలికపై రేప్ జరిగినట్లు ఒక వర్గం మీడియా, సోషల్ మీడియాలో వచ్చిన వార్తల్లో ఎలాంటి నిజం లేదని బాధితురాలిగా ప్రచారం జరుగుతున్న బాలిక అన్నయ్య స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన వీడియో విడుదల చేసి, తప్పుడు వార్తలతో ఒక ఆడపిల్ల జీవితాన్ని అనవసరంగా నాశనం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి తప్పుడు ప్రచారంపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఆ రోజు జరిగిన వాస్తవాలను ఆయన వివరించారు. ఆయన మాటల్లోనే--- "డాబర్ పేస్ట్ ఉచిత పంపిణీ స్టోర్ దగ్గర చిన్న దొంగతనం జరిగింది. చోరికి పాల్పడ్డ యువతిని పట్టుకుని కొందరు కొట్టారు. అక్కడే ఉన్న తన చెల్లి, వదిన ఏం జరుగుతుందో అని చూస్తున్నారు. అప్పుడే అక్కడ ఉన్న కొందరు మా చెల్లి, వదిన ను చోరికి పాల్పడ్డ యువతి సంబంధికులు అనుకుని చేయి లాగి కొట్టారు. వెంటనే నేను, మా నాన్న వెళ్లి అడ్డుకుని ఎందుకు మా వాళ్లని కొడుతున్నారని ప్రశ్నించాము. తిరిగి వారిని కొట్టాము. వారు చేసిన తప్పును గ్రహించి మా చెల్లె కాళ్ల మీద పడ్డారు. అమ్మా.. క్షమించండి..దొంగ తరుపున అనుకుని కొట్టాము.. తప్పైందని మా కాళ్లమీద పడ్డారు. మేము క్షమించి వదిలేశాము. కాని దీన్ని కావాలని తప్పుగా ప్రచారం చేస్తున్నారు. మా చెల్లె మీద రేప్ జరిగిందని ప్రచారం చేయడం పద్దతికాదు. తప్పుడు ప్రచారం చేసే వారిపై చర్యలు తీసుకోవాలి. అమ్మాయి జీవితం ఆగం చేసేందుకు న్యూస్ వేస్తున్నారా అమ్మాయి చదువుకుంటుంది. రేపు కాలేజీకి వెళ్లాలన్న, పెళ్లి సంబంధాలు చూడాలన్న ఇబ్బంది. ఎందుకు తప్పుడు వార్తలతో ఆగం చేస్తున్నారు ఏదైనా జరిగి ఉంటే మేమే కేసు పెట్టేవాళ్లం. ఎందుకు మా జీవితాలతో ఆడుకుంటున్నారు చట్ట పరంగా చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించారు. గోప్యత కారణంగా వారి వివరాలు వెల్లడించ లేదు

# ముఖ్యమంత్రి భూపాలపల్లి జిల్లా పర్యటన ఏర్పాట్ల ను పరిశీలించిన జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్



**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, ఫిబ్రవరి 3:**
08-02-2026 న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూపాలపల్లి జిల్లా పర్యటనలో భాగంగా కొడవటంచ ఆలయాన్ని సందర్శించి ఆలయ నిర్మాణ పనులను పరిశీలించనున్న నేపథ్యంలో, జిల్లా ఎస్పీ శ్రీ సిరిశెట్టి సంకీర్త్ ఐపీఎస్ గ కొడవటంచ ఆలయంలో జరుగుతున్న నిర్మాణ పనులు, హెలిప్యాడ్ మరియు రోడ్డు ఏర్పాట్లను పరిశీలించారు.అనంతరం భూపాలపల్లి పట్టణంలోని మంజూరు నగర్‌లో ఏర్పాటు చేయనున్న సభా ప్రాంగణ స్థలం, హెలిప్యాడ్, పార్కింగ్ ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, ప్రజల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులకు తగు సూచనలు చేశారు.ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.



# మహిళల ఆర్థికాభివృద్ధే సీపీఎఫ్ లక్ష్యం



**చెన్నరావుపేట ఫిబ్రవరి 03 (ప్రజా జ్యోతి):**
మండలంలోని తిమ్మరాయినేని పహాడ్ గ్రామ పంచాయతీ పరిధిలోని చంద్రు తండాలో సెంటర్ ఫర్ పీపుల్స్ ఫారెస్ట్ (సిపిఎఫ్) ఆధ్వర్యంలో మంగళవారం మహిళా స్వయం సహాయక సంఘాలకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ దారవత్ రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ...గ్రామాల్లోని మహిళా సంఘాలను బలోపేతం చేయడం ద్వారానే మహిళా సాధికారత సాధ్యమవుతుందని పేర్కొన్నారు. మహిళలు ఆర్థికంగా ఎలా ఎదగాలి, స్వయం ఉపాధి మార్గాలను ఎలా అందిపుచ్చుకోవాలనే అంశాలపై సీపీఎఫ్ అందిస్తున్న శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.మహిళలు పొదుపుతో పాటు ఆర్థికాభివృద్ధి సాధించేలా దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఫెసిలిటేటర్ బాణోత్ వీరన్న నాయక్, ఉప సర్పంచ్ బాణోత్ రవి,స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా సీఎం కప్ క్రీడలు

**చెన్నారావుపేట ఫిబ్రవరి 3 (ప్రజా జ్యోతి) :**
గ్రామీణ ప్రాంతాల్లోని అద్భుతమైన క్రీడా ప్రతిభను వెలికితీయడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ టోర్నమెంట్ చెన్నారావుపేట మండల కేంద్రంలో మంగళవారం ఘనంగా ప్రారంభమైంది. స్థానిక సిద్ధార్థ ఉన్నత పాఠశాల మైదానంలో ఎంపీడీఓ వెంకట సాయి శివానంద్ అధ్యక్షతన జరిగిన ఈ క్రీడ పోటీల్లో మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ బాలకృష్ణ, తహసీల్దార్ అబిద్ అలీ, ఎంఈఓ బైరి సరళ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా డాక్టర్ బాలకృష్ణ మాట్లాడుతూ.. క్రీడలు కేవలం వినోదం కోసమే కాకుండా శారీరక దృఢత్వానికి, గ్రామీణ క్రీడాకారులు తమ ప్రతిభను రాష్ట్ర స్థాయికి చాటుకోవడానికి ఒక గొప్ప వేదిక అని కొనియాడారు. అనంతరం తహసీల్దార్ అబిద్ అలీ మాట్లాడుతూ...శారీరక ఆరోగ్యం బాగుంటేనే మానసిక ఆరోగ్యం బాగుంటుంది. యువత ప్రతిరోజూ కనీసం ఒక గంట పాటు వ్యాయామం లేదా ఆటలకు కేటాయించాలి అని సూచించారు.ఈ క్రీడా పోటీలో ఉప్పరపల్లి, చెన్నారావుపేట, పాపయ్యపేట, జల్లి, అమీనాబాద్ వారు పాల్గొన్నారు.కోకో, కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్ (మహిళలు ఒ పురుషుల విభాగాల్లో) వ్యాయామ ఉపాధ్యాయులు స్వప్న, బిక్షపతి, మంజుల, నరసింహారాములు, రమేష్ ఆధ్వర్యంలో పోటీలు పారదర్శకంగా జరిగాయి.వివిధ గ్రామాల నుంచి మంది క్రీడాకారులు తరలిరావడంతో మైదానం కోలాహలంగా మారింది. జట్ల మధ్య పోటీ అత్యంత ఆసక్తికరంగా సాగింది.



# నల్లబెల్లిలో ఉత్సాహంగా సీఎం కప్ మండల స్థాయి క్రీడలు




**నల్లబెల్లి, ఫిబ్రవరి 3( ప్రజా జ్యోతి):**
నల్లబెల్లి మండల పరిధిలోని రుద్రగూడెం కాకతీయ బ్రిలియంట్ హైస్కూల్ ఆవరణలో మంగళవారం సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలు అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. గ్రామ స్థాయిలో ప్రతిభ చాటిన క్రీడాకారులు ఈ పోటీలలో తలపడ్డారు.?ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన తహసీల్దార్ ముప్పు కృష్ణ మాట్లాడుతూ. గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికితీయడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ పోటీలను నిర్వహిస్తోందని తెలిపారు. మండల స్థాయిలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేస్తామని వెల్లడించారు. ఎంఈఓ అనురాధ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. ఈ క్రీడా వేడుకలో కాకతీయ బ్రిలియంట్ హైస్కూల్ డైరెక్టర్ రామారావు, హెచ్ఎం రణధీర్ రెడ్డి, రుద్రగూడెం సర్పంచ్ మంద సుజాత రాజిరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు లక్ష్మి, సుధాకర్ పాల్గొన్నారు. పోటీలను పీఈటీలు రవీందర్, దేవి లాల్ పర్యవేక్షించగా, పెద్ద సంఖ్యలో విద్యార్థులు, ఉపాధ్యాయులు హాజరై క్రీడాకారులను ఉత్సాహపరిచారు.



# తహసీల్దార్‌కు మద్ది మేడారం అమ్మవార్ల ప్రసాదం అందజేత

**నల్లబెల్లి, ఫిబ్రవరి 3( ప్రజా జ్యోతి):**
నల్లబెల్లి మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన నాగరాజుపల్లి మద్ది మేడారం సమ్మక్క,సారలమ్మల ఆశీస్సులు అధికార యంత్రాంగానికి అందాయి. మంగళవారం మద్ది మేడారం సమ్మక్క,సారలమ్మల ప్రధాన పూజారి దురిశెట్టి నాగరాజు నల్లబెల్లి తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ముప్పు కృష్ణ కి అమ్మవార్ల శేష వస్త్రంతో పాటు అత్యంత పవిత్రమైన ప్రసాదాన్ని (బంగారం.బెల్లం) అందజేసి ఆశీర్వచనాలు పలికారు. ఆలయ విశేషాలను, రానున్న జాతర ఏర్పాట్లను పూజారి ఈ సందర్భంగా వివరించారు. అమ్మవార్ల ప్రసాదాన్ని తహసీల్దార్ ముప్పు కృష్ణ భక్తిశ్రద్ధలతో స్వీకరించారు. నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, అమ్మవార్ల కృపాకటాక్షాలు అందరిపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.




# డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్ స్ట్రాంగ్ రూము పరిశీలించిన అబ్జర్వర్ నర్సింహ రెడ్డి

**జనగామ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 2 (ప్రజాజ్యోతి) :**
మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నియమించబడిన జనరల్ అబ్జర్వర్ ఎ. నర్సింహా రెడ్డి ఘనపూర్, జనగాం మున్సిపాలిటీ పరిధిలోని నామినేషన్ ఉపసంహరణ కేంద్రం, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్, స్ట్రాంగ్ రూమ్‌ను మంగళవారం సందర్శించి అక్కడి ఏర్పాట్లను సమీక్షించారు. జనరల్ అబ్జర్వర్‌కు ఎన్నిక లకు సంబంధించిన ప్రస్తుత ఏర్పాట్లు అలాగే తీసుకుంటున్న చర్యలపై అధికారులు వివరించారు. ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణకు సంబంధించిన భద్రతాచర్యలు, మెటీరియల్ నిల్వ విధానం, సీసీ కెమెరా పర్యవేక్షణ, రికార్డ్ నిర్వహణ వంటి అంశాలపై సంబంధిత అధికారులకు అబ్జర్వర్ సూచనలు ఇచ్చారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, సజావుగా నిర్వహించడానికి అన్ని విధాల జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా స్ట్రాంగ్ రూమ్ వద్ద భద్రతా ఏర్పాట్లు పటిష్టంగా ఉండాలని, ఎన్నికల సామగ్రి పంపిణీ, స్వీకరణ ప్రక్రియలో ఎలాంటి లోపాలు ఉండకూడదని సూచించారు. ఈ పర్యటనలో ఆయనతో పాటు నోడల్ ఆఫీసర్ మాత్రు నాయక్ పిడి హౌసింగ్, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.



# బాల్య వివాహాల నిర్మూలన పై అవగాహన

**చిట్యాల( ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 3,**
మండలంలోని వెంకట్రావుపల్లి సి,జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో మంగళవారం ఐ సి డి ఎస్ సూపర్ వైజర్ జయప్రద ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలన గురించి అవగాహన కల్పించారు. జెండర్ స్పెషలిస్ట్ అనూష మమతలు పలు అంశాలు వివరిస్తూ బాల్య వివాహాలు,బాల కార్మికులు, బేటీ బచావో- బేటీ పడావో,చదువు సంరక్షణ, బాలల హక్కులు, పోక్సో చట్టం, సోషల్ మీడియా మహిళల సమస్యలపై టోల్ ఫ్రీ నెంబర్స్ 1098 1981 14567,112 అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తౌటం లక్ష్మి, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.



# వర్ధన్నపేట మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ప్రకటన



**వర్ధన్నపేట, ఫిబ్రవరి 3 ప్రజా జ్యోతి :**
వర్ధన్నపేట మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీని బలపరిచే దిశగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు 12 మంది వార్డు అభ్యర్థులను అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా పనిచేసే అభ్యర్థులను ఎంపిక చేసినట్లు తెలిపారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రకటించిన

**అభ్యర్థుల వివరాలు ఇలా ఉన్నాయి:**
1వ వార్డు – బెజ్జం పాపరావు
2వ వార్డు – భూక్యా ప్రమీల –బాబులాల్
3వ వార్డు – మొహమ్మద్ అఫ్జర్
4వ వార్డు – సునావత్ కమిలి –భీమా నాయక్
5వ వార్డు – భూక్యా స్రవంతి – నరేష్ నాయక్
6వ వార్డు – మలోతు దేవేందర్
7వ వార్డు – భూక్యా శ్రీలత –రాము
8వ వార్డు – పాలకుర్తి సారంగపాణి
9వ వార్డు – మంచాల లత – రామకృష్ణ
10వ వార్డు – కొండేటి రజిత –సాంబయ్య
11వ వార్డు – ఈగ దామోదర్
12వ వార్డు – తిరుపెల్లి వాణి – కుమారస్వామి
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. వర్ధన్నపేట మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరేయడమే లక్ష్యంగా అందరూ కలిసి పనిచేయాలని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పిలుపునిచ్చారు.

# గ్రామపంచాయతీ ఆవరణలో ఫిర్యాదుల బాక్స్ ఏర్పాటు

**కాళేశ్వరం ఫిబ్రవరి:03( ప్రజాజ్యోతి):**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం మద్దులపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో మంగళవారం సర్పంచ్ సరిత ఆధ్వర్యంలో ఫిర్యాదుల బాక్స్‌ను ఏర్పాటు చేశారు. గ్రామంలోని సమస్యలను మౌఖికంగా చెప్పడంలో ఇబ్బందులు ఎదుర్కొనే వారు తమ ఫిర్యాదులను రాతపూర్వకంగా ఫిర్యాదు బాక్సులో వేయవచ్చని సర్పంచ్ తెలిపారు. ప్రతి సోమవారం ఫిర్యాదు బాక్స్‌ను తెరిచి అందులో వచ్చిన సమస్యలను పరిశీలించి, పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటామని ఆమె పేర్కొన్నారు. సోషల్ మీడియాలో సమస్యలను వైరల్ చేయకుండా, నేరుగా ఫిర్యాదు బాక్స్ ద్వారా సమస్యలను తెలియజేయాలని గ్రామస్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లచ్చిరెడ్డి, కార్యదర్శి స్వాతి, వార్డు సభ్యులు శ్రీజ తదితరులు పాల్గొన్నారు.



# వనదేవతల కీర్తి ప్రతిష్టతలను దెబ్బతీయడమే బిఆర్ఎస్ పార్టీ లక్ష్యమా

## ఏటూరునాగారం కాంగ్రెస్ పార్టీ నాయకులు చిటమట రఘు



**ఏటూర్ నాగారం ఫిబ్రవరి 03 ప్రజా జ్యోతి :** మేడారం సమ్మక్క-సారలమ్మ వనదేవతల కీర్తి ప్రతిష్టతలను దెబ్బతీయడమే బిఆర్ఎస్ పార్టీ లక్ష్యమా అని ప ఏటూరునాగారం మండల కాంగ్రెస్ నాయకులు చిటమట రఘు ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక పాత్రికేయులతో మాట్లాడుతూ.రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం, మేడారం జాతరపై, మంత్రి సీతక్క పై నిత్యం అసత్య ప్రచారాలు చేయడమే బిఆర్ఎస్ పార్టీ ఎజెండాగా వ్యవహరిస్తున్న తీరుపై తీవ్ర అసహ్యం వ్యక్తం చేశారు.మేడారంలో బయటకురాని ఘోరాలు, మేడారంలో బాలికపై గ్యాంగ్ రేప్ అంటూ తప్పుడు ప్రచారం చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ పత్రికలు మరియు ప్రింట్ మీడియా.తప్పుడు ప్రచారం అంటూ ఎస్పీ వివరణ ఇచ్చినప్పటికీ తప్పుడు ప్రచారం చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ పత్రికలు అండ్ ప్రింట్ మీడియా .వనదేవతలపై కొందరు స్వామీజీలు, కొన్ని పార్టీ పత్రికలు చేసే తప్పుడు ప్రచారాలను వ్యతిరేకిస్తున్నాం.ఖండాలు దాటి, మేడారం భారీ విజయవంతమైనందుకు, భారీ నిధులు కేటాయించి, ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి వెలుగుల ప్రసరించడంతో జీర్ణించుకోలేకపోతున్న బిఆర్ఎస్ పార్టీ పత్రిక అండ్ ప్రింట్ మీడియా తప్పుడు ప్రచారాలు సృష్టిస్తున్నారు. ఫేక్ న్యూస్ స్ప్రెడింగ్ పత్రికలు.అసత్య ప్రచారాలు చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ శాఖ అధికారులను కోరిన మండల కాంగ్రెస్ నాయకులు ఏటూరునాగారం చిటమట రఘు ఎస్పీ వివరణ ప్రకారం దొంగతనం విషయంలో గొడవ జరిగితే పొరపాటున బాలికపై చేయి చేసుకోవడంతో అక్కడ స్థానికుల ద్వారా గొడవ సద్దుమణిగిందన్నారు.తప్పుడు ప్రచారాలతో మా చెల్లి జీవితాన్ని ఆగం చేయకూడదని కుటుంబ సభ్యులు సోషల్ మీడియాలో వివరిస్తున్నారు.మేడారం అభివృద్ధి చరిత్రలో నిలిచిపోయే విధంగా సీఎం రేవంత్ రెడ్డి,మంత్రి సీతక్క చేస్తున్నందున ప్రశంసలు రావడంతో జీర్ణించుకోలేక కుట్రలు చేస్తున్నారు.సమ్మక్క సారలమ్మ వనదేవతల పై రాజకీయ తప్పుడు ప్రచారాలు మానుకోవాలని హెచ్చరించారు

# పదవి కోసం కాదు ప్రజా సేవ కోసం వస్తున్నా

## 2వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి బానోతు జ్యోతి నవీన్ నాయక్

## నన్ను ఆదరిస్తే,వార్డులో ప్రతి సమస్యను పరిష్కరిస్తా



**వర్ధన్నపేట ఫిబ్రవరి 3, ప్రజా జ్యోతి :** పదవి కోసం కాదని, ప్రజలే ఊపిరిగా పనిచేస్తానని వరంగల్ జిల్లా వర్ధన్నపేట మున్సిపాలిటీ బిఆర్ఎస్ 2వ వార్డు అభ్యర్థిని బానోతు జ్యోతి నవీన్ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,తనను ఆదరిస్తే 2వ వార్డును అభివృద్ధి చేస్తానని తెలిపారు. ప్రజల పక్షాన నిలబడే వ్యక్తిని అని, ప్రజల కష్టసుఖాలలో పాలుపంచుకుంటానని పేర్కొన్నారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ, ప్రజల అవసరాలను తీరుస్తానని హామీ ఇచ్చారు. బిఆర్ఎస్ పార్టీ తరపున తనకు బీఫామ్ ఇచ్చినందుకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ఎమ్మెల్యే ఆరు రమేష్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గత బిఆర్ఎస్ హయాంలో వర్ధన్నపేట పట్టణంలో జరిగిన అభివృద్ధిని చూసి ఈసారి ఎన్నికల్లో2వ వార్డు ప్రజలందరూ తనను ఆశీర్వదించి ఒక్కసారి అవకాశం ఇవ్వాలని ఈ సందర్భంగా ప్రజలను కోరారు.

# ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాలతో బియ్యం పంపిణీ



**చెన్నారావుపేట ఫిబ్రవరి 03 (ప్రజా జ్యోతి):** చెన్నారావుపేట మండలం ఎల్లాయగూడెం గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన 8వ వార్డు మెంబర్ మాతృమూర్తి, కీర్తిశేషులు పానుగంటి సూరమ్మ గత కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో మరణించిన విషయం తెలిసిందే. మంగళవారం దశదినకర్మ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ నాయకులువారి కుటుంబాన్ని పరామర్శించారు.ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారం బాధిత కుటుంబానికి అండగా ఉంటూ 50 కేజీల బియ్యమును అందజేశారు. సూరమ్మ గారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, ఆ కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారుఈ కార్యక్రమంలో చెన్నారావుపేట మండల కాంగ్రెస్ పార్టీ కోశాధికారి చిప్ప లక్ష్మణ్, ఒకటవ వార్డు మెంబర్ మంచాల స్వర్ణ, నాయకులు గడికొప్పుల సాంబయ్య, యువ నాయకులు చిప్ప ఈశ్వర్, మాధవ నగర్ కాలనీ ఇందిరమ్మ కమిటీ సభ్యులు పోతరాజు నరసయ్య,మంచాల సదయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ ఎస్ నేతలు అమాయక ప్రజలను పావులుగా వాడుకోవడం సిగ్గుచేటు



**ఏటూర్ నాగారం ఫిబ్రవరి 03 ప్రజా జ్యోతి :** ఆసియాలోనే అతిపెద్ద గిరిజన పండగ, కోట్లాది మంది భక్తుల నమ్మకమైన మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతరను రాజకీయ లబ్ధి కోసం బీఆర్ఎస్ నేతలు అప్రతిష్ట పాలు చేయడం అత్యంత హేయమైన చర్య.జాతర ఏర్పాట్లపై విమర్శలు చేయించడానికి అమాయక ప్రజలకు, అపరిచితులకు మీ మొక్కు తీచర్చడం కోసం కోడి ఫ్రీ అని ఆశ చూపించి బలవంతంగా మాట్లాడించడం బీఆర్ఎస్ నేతల దిగజారుడు రాజకీయాలకు పరాకాష్ట.రెండున్నర కోట్ల మంది భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో దర్శించుకున్న ఈ పవిత్ర జాతరపై, కేవలం రాజకీయ ఉనికి కోసం విష ప్రచారం చేయడం కోట్లాది మంది భక్తుల మనోభావాలను దెబ్బతీయడమే.గతంలో ఎన్నడూ లేని విధంగా అత్యుత్తమ ఏర్పాట్లు చేశామని ప్రతిపక్షాలు కూడా ప్రశంసిస్తుంటే, ఓర్వలేక కొందరు నేతలు గ్రామీణ ప్రజలను ప్రలోభాలకు గురిచేసి తప్పుడు వీడియోలు చిత్రీకరించడం సిగ్గుచేటు.ట్రాఫిక్ నియంత్రణ నుంచి భక్తుల సౌకర్యాల వరకు అధికారులు, పోలీసులు అహర్నిశలు శ్రమించి జాతరను విజయవంతం చేశారు. కుట్రలు పన్నుతున్న వారికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారు. అభివృద్ధిని అడ్డుకోవడమే లక్ష్యంగా పెట్టుకున్న ఇలాంటి శక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరుతున్నాం.మంత్రి సీతక్క నాయకత్వంలో మేడారం జాతరను ప్రభుత్వం ఒక యజ్ఞంలా నిర్వహించింది. ఇలాంటి చిల్లర రాజకీయాలకు భయపడేది లేదని, భవిష్యత్తులో మేడారం ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేస్తామని ఈ సందర్భంగా స్పష్టం చేస్తున్నాం. ఏటూర్ నాగారం మండలశీ దొడ్ల కొత్తూరు కి చెందిన అదివాసి లు వాపోతున్నారు.

# యంగ్ రైటర్స్ మిలన్ కు పడిదం రాజేందర్ ఎంపిక



**చెన్నారావుపేట ఫిబ్రవరి 3 (ప్రజా జ్యోతి) :** హైదరాబాద్‌లోని సెంట్రల్ యూనివర్సిటీ సమీపంలో గల పూలే అంబేద్కర్ సెంటర్ ఫర్ ఫిలాసఫీ ప్రాంగణంలో ఫిబ్రవరి 7, 8 తేదీలలో నిర్వహించనున్న కొత్తతరం కవుల మిలన్' (యంగ్ రైటర్స్ వర్క్‌షాప్)కు చెన్నారావుపేట మండలం, అక్కల్ చెడ గ్రామానికి చెందిన యువ కవి, గాయకుడు పడిదం రాజేందర్ ఎంపికయ్యారు.తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుండి ఎంపిక చేసిన 40 మంది ప్రతిభావంతులైన కవులలో రాజేందర్‌కు చోటు దక్కడం విశేషం. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజ మార్పు కోసం, బహుజన సిద్ధాంత వ్యాప్తి కోసం తన కలం నిరంతరం నిజాయితీగా పనిచేస్తుందని తెలిపారు. పాటలు, కథలు, కవితల ద్వారా సమాజాన్ని మేల్కొలుపుతానని, తనను ఎంపిక చేసిన సీనియర్ కవులకు, మేధావులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ రెండు రోజుల కార్యక్రమంలో కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహీత డాక్టర్ పసునూరి రవీందర్, జిలుకర శ్రీనివాస్, మెర్సీ మార్గరెట్, స్కైబాబా, కవి యాకుబ్, తగుళ్ల గోపాల్ వంటి హేమాహేమీలు ముఖ్య అతిథులుగా విచ్చేసి యువ కవులకు దిశానిర్దేశం చేయనున్నారు. రాజేందర్ సాధించిన ఈ గుర్తింపు పట్ల ఆయన కుటుంబ సభ్యులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# మీ సేవలో స్లాట్ బుకింగ్ చేసుకున్న దివ్యాంగులు యుడిఐడి సదరం క్యాంపుకు హాజరుకావాలి

**జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారిణి : వసంత**

**జనగామ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 02 (ప్రజాజ్యోతి) :** జనగామ జిల్లాలోని వివిధ రకాల వికలాంగులు కొత్త వారు, రెన్యూవల్ వారు మీసేవ లో యూడిఐడి వెబ్సైట్ లో స్లాట్ బుకింగ్ చేసుకున్న వారు రసీదులో ఉన్న ఫోన్ నెంబర్ కు మెసేజ్ వచ్చిన తేదీలలో జనగామ జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి లో ఏర్పాటు చేసిన సదరం శిబిరానికి హాజరుకావాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారిణి వసంత కోరారు. ఈనెల 6వ తేదీ నుండి కొనసాగే ఈ శిబిరం 6, 9, 11, 18, 19, 23, 27వ తేదీలలో ఆర్థో, దృష్టి , వినికిడి లోపం, మానసిక, తలసేమియా, క్రానిక్ న్యూరాలజీ, సంబంధిత వికలాంగులకు డాక్టర్ లచే క్యాంపులు నిర్వహించబడు తుందన్నారు. కొత్తవి 225 ఉండగా, రెన్యూవల్ 65 ఉన్నాయని మొత్తంగా 290 మందికి అవకాశం ఉన్నదన్నారు. యుడిఐడి సదరం స్లాట్ బుకింగ్ కు మీసేవ లో రూ.35 లు మాత్రమే చెల్లించాలని, సదరం సర్టిఫికెట్ లో 40 శాతం కన్నా తక్కువగా ఉండి రిజెక్ట్ అయిన వికలాంగులు మీ సేవలో యుడిఐడి వెబ్సైట్లో కొత్తగా నమోదు చేసుకునే అవకాశం ఉన్నదన్నారు. ఫోన్ కు మెసేజ్ వచ్చినవారు డాక్టర్ రిపోర్టులతో ఆధార్ కార్డు ఫోటో మీసేవ రసీదు తో జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో ఏర్పాటు చేసిన శిబిరానికి హాజరు కాగలరని తెలియజేశారు.

ఇతర వివరాలకు సెల్ నెంబర్ 8008202287 ను సంప్రదించాలన్నారు.

# ములుగు మున్సిపాలిటీ ఎన్నికల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు వీరే

**- ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్**






**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా కేంద్రం నూతనంగా ఏర్పడ్డ ములుగు మున్సిపాలిటీ ఎన్నికల కోసం 20వార్డులకు అభ్యర్థులను జిల్లా కాంగ్రెస్ పార్టీ మంగళవారం ప్రకటించింది. 1వ వార్డు అలోత్ పద్మ దేవ్ సింగ్ (ఎస్టీ మహిళ),2వ వార్డు బూజుగుండ్ల మొగిలి(ఎస్సీ జనరల్),3వవార్డు యాసం వసంత రవికుమార్ (జనరల్ మహిళ),4వ వార్డు గుంటోజు పావని నిరంజన్ (జనరల్ మహిళ),5వ వార్డు గుగ్గిళ్ళ దివ్య సుజన్(ఎస్సీ మహిళ),6వ వార్డు చింత నిప్పుల చంద్రకళ బిక్షపతి (బీసీ జనరల్), 7వ వార్డు వంగ సుమలత రవి యాదవ్(జనరల్),8వ వార్డు నల్లెల్ల స్వాతి భరత్ కుమార్ (జనరల్ మహిళ),9వ వార్డు వేల్పుల శ్రావణి భరత్ రావు(బీసీ మహిళ),10వ వార్డు గజ్జెల సుస్మిత(బీసీమహిళ), 11వ వార్డు కేశెట్టి నవీన్(బీసీ జనరల్),12వ వార్డు కక్కెర్ల అశోక్ గౌడ్(జనరల్),13వ వార్డు చిలు వేరు సాంబయ్య(ఎస్సీ జనరల్), 14వ వార్డు షాహిన్ మీర్జా (జనరల్ మహిళ),15వవార్డు బండారు నిర్మల హరినాధం (బీసీ మహిళ), 16వ వార్డు ఎండీ కుత్బుద్దిన్ (జనరల్),17వ వార్డు ఇమ్మడి రాజు యాదవ్(బీసీ జనరల్),18వ వార్డు జక్కుల కోమల (రేవంత్ యాదవ్), 19వ వార్డు పౌడాల ఓంప్రకాష్ (జనరల్),20వ వార్డు హాట్కర్ ప్రశాంత్(ఎస్టీ జనరల్)ను ఎంపిక చేశారు. 20 మంది కౌన్సిలర్ సభ్యులకు బి ఫోమ్స్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ అందజేశారు.

# కలెక్టర్ దివాకర్ ను సన్మానించిన తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** మేడారం మహా జాతరలో గద్దెల పునర్నిర్మాణంలో అహర్నిశలు శ్రమించి అక్కడే ఉంటూ పనులు పర్యవేక్షించి మేడారం జాతరను విజయ వంతం చేసిన కలెక్టర్ దివాకరను తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు కలెక్టర్ కు అసోసియేషన్ డైరీ అందజేశారు. అదేవిధంగా అడిషనల్ కలెక్టర్ మహేందర్ జీ,రెవెన్యూ అధికారులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ములుగు అదనపు కలెక్టర్, అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎం.సంపత్ రావు, సెక్రెటరీ జీవన్ కుమార్, ట్రెజరర్ ప్రకాష్ రెడ్డి, అసోసియేట్ ప్రెసిడెంట్ కొమురయ్య,సంఘం నాయకులు ఏం.రాజు,బి. శ్రీనివాస్,లక్ష్మణ్ నాయక్, యశ్వంత్,విజయభాస్కర్ శైలజ,రఫీక్,దుర్గారావు,శంకర్,రాజేశ్వరరావు,డిరాజు,బి.బాలయ్య,టిసారంగ పాణి,జి.రాజ్ కుమార్, మాధవి శీతల్,సునీత, సందీప్,రహీం అహ్మద్, దేవేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడెడ్ రిటైర్డ్ ఉపాధ్యాయులకు యూనిక్ ఐడి కేటాయించాలి

**- డిఈఓ కు వినతిపత్రం అందించిన టిపిటిఎఫ్ బాధ్యులు**



**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 03(ప్రజాజ్యోతి):** 2024 మార్చి నుండి రిటైర్ అయిన ఎయిడెడ్ ఉపాధ్యాయులకు ట్రెజరి యూనిక్ ఐ డి నంబర్ కేటాయించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్(టిపిటిఎఫ్) బాధ్యులు మంగవరం డిఈఓ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఊటుకూరి అశోక్ మాట్లాడుతూ రిటైర్డ్ ఉపాధ్యాయుల జాబితాను జిల్లా డీఈఓ కార్యాలయం నుండి రాష్ట్ర కార్యాలయానికి ప్రతిపాదనలు పంపించాలని తద్వారా రిటైర్ అయిన ఎయిడెడ్ ఉపాధ్యాయులకు రావలసిన పెన్షన్ ప్రయోజనాలు మరియు భవిష్యత్తులో ప్రభుత్వం ఇచ్చే డిఏ, పి ఆర్ సి లకు ఎలాంటి ఇబ్బంది రాకుండా ఉంటుందని తెలిపారు. అందుకు అనుగుణంగా జిల్లా విద్యాశాఖ కార్యాలయం నుండి రిటైర్డ్ టీచర్ల జాబితా తెప్పించుకొని రాష్ట్ర అధికారులకు వెంటనే పంపి రిటైర్డ్ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. వినతి పత్రం సమర్పించిన వారిలో వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఊటుకూరి అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు జట్టబోయిన స్వామి, రాష్ట్ర పూర్వ కార్యదర్శి కదారి భోగేశ్వర్, పూర్వ జిల్లా ప్రధాన కార్యదర్శి పూజారి మనోజ్,సభ్యులు అశోక్ మరియు జిల్లా బాధ్యులు భీమల్ల సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు

**పాల్గొన్న ఎంపీడీవో, తహాశిల్దార్, ఎస్సై**



**ఖానాపూర్/ఫిబ్రవరి: 3(ప్రజా జ్యోతి):** ఖానాపూర్ మండలం అశోక్ నగర్ సైనిక్ స్కూల్ ఆవరణలో ఎంపీడీవో వనపర్తి అద్వైత ఆధ్వర్యంలో మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహించారు. గ్రామీణ స్థాయిలో పలు క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు మండల స్థాయి క్రీడల్లో తలపడ్డారు. ఈ సందర్భంగా మండల అధికారులు మాట్లాడుతూ.. గ్రామీణ స్థాయిలో ఉత్తమ నైపుణ్యం కలిగిన క్రీడాకారులను గుర్తించేందుకు సీఎం కప్ క్రీడలు దోహదపడతాయన్నారు. క్రీడలతో శారీరిక, మానసిక ఆరోగ్యం మెరుగు పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నంగునూరు రమేష్, ఎస్సై రఘుపతి తదితరున్నారు.

# అభ్యర్థులకు బి ఫారాలు అందజేసిన టీఆర్పి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్

**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, ఫిబ్రవరి 3.** మంగళవారం రోజున భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఐదు వార్డులకు గాను తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్పీ) అభ్యర్థులకు బీ-ఫారాలు అందజేయడం జరిగింది. తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు తీన్మార్ మల్లన్న గారి ఆదేశాలు, రాష్ట్ర కమిటీ మార్గదర్శకాల మేరకు టీఆర్పీ పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ ఐదుగురు అభ్యర్థులకు అధికారికంగా బీ-ఫారాలు అందజేసి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. అభ్యర్థులవివరాలు చూసినట్లయితే 10 వ వార్డ్ అవధూత కవిత, 18 వ వార్డు గాజ వేణుగోపాల్, 22 వ వార్డు కౌటం సౌమ్య,28 వ వార్డ్ ఇనుగాల ప్రణయ్ రాజ్ 29 వ వార్డు మామిడి శ్రీకాంత్ కు అందజేశారు. ఈ సందర్భంగా రవి పటేల్ మాట్లాడుతూ, తెలంగాణలో బహుజనుల ఆశలు, ఆకాంక్షలకు ప్రతినిధిగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ నిలబడుతోందని తెలిపారు. గతంలో ఎన్నికలు వచ్చినప్పుడు ఇతర పార్టీల కార్యాలయాల ముందు బ్రతిమిలాడే పరిస్థితి ఉండేదని, నేడు మన పార్టీ నుంచే మన బహుజన అభ్యర్థులకు బీ-ఫారాలు ఇవ్వడం గర్వకారణమని అన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు చెందిన టీఆర్పీ పార్టీ అభ్యర్థులను ప్రజలు భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. భూపాలపల్లి మున్సిపాలిటీ అభివృద్ధి కోసం టీఆర్పీ పార్టీ అభ్యర్థులు ప్రజల పక్షాన నిలబడి నిజాయితీగా పనిచేస్తారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు ఎస్ పి కే సాగర్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇనుగాల ప్రణయ్ రాజ్ జిల్లా నాయకులు సంతోష్ శ్రీకాంత్ సిద్దు జస్వంత్ కోటేష్ నాయకులు, కార్యకర్తలు, అభ్యర్థులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

